




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 13 అక్టోబర్ 2025


## గ్రూపుల మధ్య నలిగిపోతున్న

# కాంగ్రెస్ కార్యకర్తలు

కాంగ్రెస్ నేతల మధ్య పోరు....

బి ఆర్ ఎస్ కు కలిసి వచ్చే అవకాశం....

హుస్నాబాద్ లో అన్నీ తానై నడిపిస్తున్న మంత్రి పొన్నం

దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల్లో కమిటీలకు నోచుకొని దుస్థితి....

జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ సమావేశానికి డుమ్మా కొట్టిన నియోజకవర్గ ముఖ్య



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

అధికార కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేయాల్సిన నాయకులు మూడు గ్రూపులు ముపై ఆరు ఆలుకలు అనే నానుడిని జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రుజువు చేసుకుంటుంది అనే విమర్శలు వెలువడుతున్నాయి.ఎవరికి వారే వ్యవహరించడం శోచనీయం. గ్రూపులుగా విడిపోయి పార్టీలో తమ ఆధిక్యతను ప్రదర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.దీంతో అధిష్టానానికి సిద్దిపేట జిల్లా నేతల తీరు తలనొప్పిగా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన జిల్లాలో మాత్రం పార్టీ పరిస్థితి

మిగతా 2 లో..

# గ్రామాల్లో ఎన్నికల గుసగుసలు

కోర్టు స్టేతో రిజర్వేషన్ల గజిబిజీ!

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ప్రభుత్వ నిర్ణయంపై కోర్టు స్టేం 50% లోపు రిజర్వేషన్‌తోనే ఎన్నికలుంటాయా? గ్రామాల్లో చర్చల సందడి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి మొదలవగానే, గ్రామాల రాజకీయ చర్చ. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసి నోటిఫికేషన్ విడుదల చేయగానే, రాజకీయ వేడి పెరిగింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా రిజర్వేషన్లు 50% మించాయని పలు పిటిషన్లు హైకోర్టులో దాఖలవడంతో, కోర్టు స్టే విధించింది.నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించిన హైకోర్టు స్టే విధించడంతో, గ్రామీణ ప్రజల్లో కొత్త సందేహాలు మొదలయ్యాయి. 42 శాతం బీసీ రిజర్వేషన్ కొనసాగుతుందా? లేక తగ్గించి 50% లోపు తీసుకురావాలా? తగ్గిస్తే ఏ గ్రామాలు జనరల్ కేటగిరీగా మారతాయి? వార్డు మెంబర్లు, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలపై మార్పులు ఉంటాయా? అనే ప్రశ్నలతో ప్రజల్లో చర్చలు ముమ్మరమవుతున్నాయి.

మిగతా 2 లో..

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు

# పోలియో చుక్కలు వేయించాలి

జిల్లా కలెక్టర్. పి. ప్రావీణ్య,

సంగారెడ్డి మాతా శిశు సంరక్షణ కేంద్రం లో పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్.

తల్లిదండ్రులు తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలి : నిర్మల జగ్గారెడ్డి, టి జి ఐ ఐ సి చైర్మన్.



2 లో..

# ఆలయ పునర్నిర్మాణ పనులను సమీక్షించిన నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



మిగతా 2 లో..

# సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా సంఘటన్ శ్రీజన్ కార్యక్రమం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

డీసీసీ అధ్యక్ష పదవిపై కార్యకర్తల అభిప్రాయం తిసుకుంటాం అని ఎఐసిసి అబ్జర్వర్ జరిత అన్నారు.కార్యకర్తలు ఎవరైనా డీసీసీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకోవచ్చుపార్టీ కార్యకర్తలే కాకుండా, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల అభిప్రాయాలు తీసుకుంటాంఈ నెల 20 వరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి AICC కి నివేదిక ఇస్తాంజిల్లా అధ్యక్ష ఎన్నిక తర్వాత మండల, బ్లాక్ తో పాటు PAC కమిటీ ప్రక్షాళన ఉంటుంది అని అన్నారు.



# పారదర్శకంగా కాంగ్రెస్ కమిటీల ఎన్నిక

ఉత్తరాఖండ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఎఐసిసి పరిశీలకురాలు జ్యోతి రౌతేలా




7 లో..

# గ్రూపుల మధ్య నలిగిపోతున్న కాంగ్రెస్ కార్యకర్తలు



(మొదటి పేజీ తరువాయి..)

రోజురోజుకు దయనీయంగా మారుతుందనే ప్రచారం జోరుగా సాగుతుంది.మంత్రి పొన్నం ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ మినహా జిల్లాలోని మిగతా అన్ని నియోజకవర్గాల్లో గ్రూపు రాజకీయాలతో ఆ పార్టీ సతమతమవుతోంది. జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురాలంటే నేతలందరూ సమన్వయంతో పనిచేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని రాష్ట్ర నాయకత్వం హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో నేతలు ఏ మేరకు కలిసి పని చేస్తారనేది వేచి చూడాలి. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గ స్థాయి నేతలు అంత ఆసక్తిని ప్రదర్శించడం లేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కేవలం పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తూతూమంతంగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని సొంత పార్టీ కార్యకర్తల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న జిల్లాలో చాలా వరకు నామినేటెడ్ పోస్టులు భర్తీ కాకపోవడంతో కిందిస్థాయి నేతలు నిరాశలో ఉన్నారు. మంత్రి పొన్నం ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గం లో ఆయన అన్ని తానై వ్యవహరిస్తున్నారు. గ్రామ, మండల స్థాయి నేతలకు టచ్ లో ఉంటూ వారికీ అన్ని విధాల అండగా ఉంటున్నారు. దీంతో జిల్లాలో అన్ని నియోజకవర్గాల కంటే లో కాంగ్రెస్ పార్టీ ఇక్కడ మెరుగ్గా కనిపిస్తుంది. కాగా దుబ్బాకలో మార్కెట్ కమిటీలతో పాటు అనేక పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, నియోజకవర్గ ఇన్చార్జి పట్టించుకోవడంలేదని ఆ పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఆయన నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వస్తుండడంతో తాము అధికారంలో ఉన్నామా.. ప్రతిపక్షంలో ఉన్నామా అనే సందేహం కలుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు ఎన్నికలు సమీపిస్తుండగా ఇప్పటికీ దుబ్బాక నియోజకవర్గం లో కీలకమైన మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ మండల కమిటీల నియామకం చేపట్టలేదని సమాచారం. ఇక గజ్వేల్ లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , బండారు శ్రీకాంత్ రావు, మహిపాల్ రెడ్డి వర్గాలుగా పార్టీ మూడు ముక్కలుగా చీలిపోయింది. దీంతో అక్కడ స్థానిక కార్యకర్తలు గ్రూపుల మధ్య నలిగిపోతున్నారు. ఇదిలా ఉంటే పార్టీ నాయకత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలోనూ చాలా గ్రామాల్లో గ్రామ కమిటీల నియామకం పూర్తి కాలేదని తెలుస్తోంది. పార్టీ పటిష్టత కోసం నాయకులు క్షేత్ర స్థాయిలో పనిచేయకపోవడంతో ఆ ప్రభావం స్థానిక ఎన్నికలపై చూపనుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజు రోజుకు దయనీయంగా మారుతుంది. నియోజకవర్గంలో మూడు పువ్వులు ఆరుకాయలుగా గ్రూపులు వర్ధిల్లుతున్నాయి. నేతలు తలోదారిన వ్యవహరిస్తుండడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. ఎవరి వెంట వెళితే తమకు నామినేటెడ్ పోస్ట్ దూరమవుతుందోననే ఆందోళన నేతల్లో వ్యక్తమవుతుంది. నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ , తాడూరు శ్రీనివాస్ గౌడ్, ధర్పల్లి చంద్రం, మీసం నాగరాజు యాదవ్ లు నేరుగా అధిష్టానంతో టచ్ లో ఉంటూ పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. వారికి స్థానికంగా బలమైన అనుచర వర్గం ఉండడంతో ఇన్చార్జికు ఇబ్బందులు తప్పడం లేదు. కాగా గ్రూపులకు అతీతంగా సమన్వయం చేయడంలో ఇన్చార్జి విఫలమయ్యాడని కిందిస్థాయి నేతలు ఆరోపిస్తున్నారు. ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ సిద్దిపేట పర్యటనలో ఈ విషయం బహిర్గతమైంది. స్థానిక ఎన్నికలకు ముందు పార్టీ కార్యకర్తలకు మంత్రి దిశా నిర్దేశం చేసిన కీలకమైన సమావేశానికి నియోజకవర్గ నేతలు డుమ్మా కొట్టారు. దీంతో రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయవకాశాల సంగతి పక్కన పెడితే నేతల మధ్య పోరు బిఆర్ఎస్ కు కలిసి వచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# గ్రామాల్లో ఎన్నికల గుసగుసలు

(మొదటి పేజీ తరువాయి..)

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు యథావిధిగా ఉండవచ్చని చెబుతుంటే, బీసీలకు 42% రిజర్వేషన్ తగ్గిస్తే, పలు గ్రామాల్లో స్థానాలు జనరల్‌గా మారే అవకాశం ఉందని స్థానికులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం వైపు నుంచి "సుప్రీంకోర్టుకు వెళ్తాం" అనే ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నప్పటికీ, ప్రజల్లో సందేహం తొలగలేదు.ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయి? ఇప్పట్లో జరిగే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు ఎవరికీ సమాధానం లేదు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరగాలి అంటున్న మేధావులు, "పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే పల్లెల్లో ప్రజాస్వామ్య పండుగ జరగేది" అంటున్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు ఒకే రిజర్వేషన్ పద్ధతిని . ప్రవేశపెట్టింది ఈసారి కూడా అదే కొనసాగుతుందా? లేక రొటేషన్ విధానాన్ని అమలు చేస్తారా? అన్నది ఆసక్తికర చర్చగా మారింది. 2011 రిజర్వేషన్ రొటేషన్ ఆధారంగా ఎస్సీ, ఎస్టీలకు కేటాయింపులు ఉండగా, బీసీలకు జనాభా ప్రాతిపదికగా 42% ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు న్యాయపరమైన సంక్షోభంలో పడింది.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత అర్థాంతరంగా స్టేతో నిలిచిపోవడంతో ఆశావహుల మనసుల్లో అనేక ప్రశ్నలు, అనుమానాలు తారసపడుతున్నాయి. ఎవరి రిజర్వేషన్ తగ్గుతుంది? ఎవరు పోటీ చేయగలరు? "50% మించకుండా రిజర్వేషన్ ఇవ్వకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు.""42% బీసీ రిజర్వేషన్‌పై హైకోర్టు స్టే ు ప్రభుత్వం సుప్రీంకోర్టుకే వెళ్తుందా?""ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అలాగే ు బీసీల్లోనే మార్పులు సంభవించే అవకాశం.""ఎన్నికలు ఎప్పుడు? ఎవరి రిజర్వేషన్ మారుతుందా? మైండ్ గేమ్ రాజకీయాలు హాట్ టాపిక్."

# ఆలయ పునర్నిర్మాణ పనులను సమీక్షించిన నిర్మల జగ్గారెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

8వ వార్డ్ హనుమాన్ నగర్ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వీరాంజనేయ స్వామి ఆలయ పునః నిర్మాణ పనులను పర్యవేక్షించిన టిజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి కిఅలయ కమిటీ వారు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందింది ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ చాట్ల సిద్దన్న ఆలయ కమిటీ అధ్యక్షులు, మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ ఈశ్వర మార్కండేయ మందిర దర్మకర్త వెంకన్న లడ్డు మాజీ కౌన్సిలర్ గుండు రవికుమార్ గడీల అశిరెడ్డి కొడురి శరథ్ చంద్ర వీరన్న స్వామి బిట్ల ప్రేమ్ కుమార్ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....

ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు .ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం లో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైనది అన్నారు.పల్స్ పోలియో చుక్కలు వేసిన తర్వాత సుమారు 99% పల్స్ పోలియో వ్యాధి నిర్మూలన జరిగిందన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి.

జిల్లాలో అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారు అన్నారు. తరువాత రెండు రోజులు ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహ లకు, ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ... వైద్య ఆరోగ్యపరంగా సంగారెడ్డి పట్టణం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది అన్నారు. సంగారెడ్డిలో మెడికల్ కళాశాల ప్రారంభించిన తర్వాత వైద్య ఆరోగ్య సేవల పరంగా ఎంతగానో మార్పు వచ్చిందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పల్స్ పోలియో చుక్కలు, చిన్నపిల్లల వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ నాగ నిర్మల , జిజిహెచ్ సూపరింటెంట్ డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ శశాంక్, ప్రభుత్వ వైద్యులు ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# పీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్

## విజయదశమి సందర్భంగా పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ ఆధ్వర్యంలో



మండల పరిధిలోని పోల్కంపల్లి – ఖమ్మంపల్లి గ్రామాల శివారులో గల పీఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నాడు నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరై మాట్లాడారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ఈప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. కాని రెండేళ్ల కాంగ్రెస్ పాలన అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఆరు గ్యారంటీలు కాదు.. కదా గ్యారంటీ లేని పథకాలుగా మిగులుతున్నాయని ఆరోపించారు. దసరా పండుగ వస్తే మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ్మా కార్యకర్తలను ఒక సారైనా కలిశారా.. తాను మాత్రం కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అభివృద్ధి పేరుతో రూ.50లక్షలు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు మంత్రిగా ఉండి అందోల్ ను అభివృద్ధి చేయడం లేదన్నారు. తెలంగాణ ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను గద్దె దించి కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని వివరించారు. అలాగే స్థానిక ఎన్నికల్లో పార్టీ నియమాలకు కట్టు బడి ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో గెలుపించాలని పిలుపునిచ్చారు. అందరు ఒకే వేదికపై ఉండేది ఒక్క అలయ్ బలయ్ కార్యక్రమం ఉంటుందన్నారు. పీఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వరంలో గత 10ఏళ్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు మేము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని మునిపల్లి మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ అన్నారు తాము రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసేందుకు వచ్చామని, అందుకే పీఎస్ ఆర్ ఫౌండేషన్ 2015లో ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తాను జడ్పీటీసీగా ఉన్నప్పుడు అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపించాం.. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందు గా దుర్గా భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి ఆకును ఒకరికొకరు పెట్టుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నారాయణ, బీఆర్ ఎస్ పుల్కల్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మునిపల్లి మండల మాజీ సర్పంచులు శంకర్, శ్రీనివాస్, వెంకటేశం గౌడ్ శంకరయ్య గోపులారం బాగయ్య మక్త క్యాసారం విట్టల్ పైతర మొగులయ్య మాజీ ఎంపీటీసీ మంద రాజశేఖర్, నాగేష్ పీఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు వనంపల్లి రాజ్ కుమార్ కల్లుగీత సంగం జిల్లా అధ్యక్షులు రమేష్ నాయకులు గడ్డం భాస్కర్, పరుశరాం గౌడ్, మౌలాన, మొగులయ్య దత్తు,సురేష్ పి ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పోల్కంపల్లి శ్రీకాంత్ అంతారం మోహన్ పెద్ద చలిమెడ శ్రీనివాస్ పిల్లోడి ధనరాజ్ గార్లపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# దేవనూరు గ్రామంలో, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, శతాబ్ది ఉత్సవాలు.



**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం దేవనూరు గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు జరుపుతున్నట్లు మటంచంద్రశేఖర్ తెలిపినారు. ఆర్ఎస్ఎస్,ను 1925 సంవత్సరంలో విజయదశమి నాడు నాగపూర్ లో, కేశవరావు బలిరాం పంత్ హెగ్డే వార్, ప్రారంభించినారు. దినదినాభివృద్ధి సాధిస్తూ షాకోప శాఖలుగా యావత్ భారతదేశం అంతా వ్యాపించింది. నేడు దేశంలోని ప్రతి గ్రామంలో సంఘ ఉత్సవాలు జరుపుతున్నారు. సంఘ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా, వక్తగా విచ్చేసిన జిల్లా శరీరక ప్రముఖ్, విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ సేవారంగంలో హిందూ సమాజాన్ని, సంఘటనను ,దేశభక్తిని సమాజంలో పెంపొందిస్తుందన్నారు. సామాజికపరంగా అందరూ సమానమే. కుటుంబాలు ప్రేమ పూర్వకంగా కలిసి మెలసిఉండాలి. పర్యావరణాన్ని కాపాడాలి .ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలనువాడరాదు. భారతీయ సాంప్రదాయాలు పాటించి, వేషధారణ, భాష సంస్కృతి బాగుండాలి .రాజ్యాంగం పట్ల వినయ విధేతలు ,గౌరవం పాటించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ్ పరివార్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**నిజాంపేట్ మేజర్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం లోనినిజాంపేట మండలం కేంద్రానికి చెందిన కడల అశోక్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందగా అట్టి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి 14,500 చెక్కును శనివారం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మాజీ సర్పంచ్లు నవాబ్ పటేల్, జగదీశ్వరి చారి, రామచంద్రరావు గంగారం, ముణ్య నాయక్ ,ప్రవీణ్ రెడ్డి, లింగాగౌడ్ నీలకంఠం, కృష్ణ సాయిలు, తదితరులు పాల్గొన్నారు

# నిండు జీవితానిక రెండు చుక్కలు

### పీఏసీఎస్ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి



**న్యాల్కల్, సూర్య, మేజర్ న్యూస్ :**

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పని వేయించాలని న్యాల్కల్ పీఏసీఎస్ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి అన్నారు. మండల కేంద్రమైన న్యాల్కల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమాన్న నిర్వహించారు. ఇందులో భాగంగానే మండలంలోని ఆత్నూర్, డప్పురు, చినిగేపల్లి మల్గి, హుమ్నాపూర్, ఇబ్రహీంపూర్, చీకుర్తి, హుస్సేనగర్ కాకిజన్వాడ, మరియంపూర్, రత్నపూర్ తోపాటు ఆయా గ్రామాల్లో 0 నుంచి 5ఏళ్ల లో పు ఉన్న చిన్నారులకు వైద్య అధికారులు, సిబ్బంది పోలియోచుక్కలు వేశారు. ఈ సందర్భంగా సిద్ధి లింగయ్య స్వామి మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు చిన్నారులు తప్పకుండా పోలియో చుక్కలు వేసుకోవాలని అన్నారు. రెండు చుక్కల పోలియో చిన్నారుల జీవితాన్ని మారుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, నాయకులు ఇసాం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**నిజాంపేట్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల పరిధిలోని రామిరెడ్డిపేట్ గ్రామంలోని పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో ఎస్సై మధుసూదన్ రెడ్డి సిబ్బందితో కలిసి శనివారం రాత్రి దాడి చేసి పుట్టి సంగయ్య ఇంటి ముందు సీసీ రోడ్ మీద 7 మంది పేకాట ఆడుతూ ఉండగా శనివారం కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి సిబ్బంది పట్టుకున్నారు వారి నుండి రూ 3070 నగదు సీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడా పేకాట ఆడి జైలు పాలు అయ్యి జీవితలు నాశనం చేసుకోవద్దని జైలు పాలు కావద్దని మీ కుటుంబాలని వీధిపాలు చేసుకోవద్దని ఎస్సై మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మానవతా దృక్పథంతో అంతక్రియలు...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పటాన్ చేరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై చెత్త ఏరుకుంటూ జీవనం కొనసాగిస్తున్న సుమారు 45 ఏళ్ల అనాథుడు మరణించగా, స్థానికుల సమాచారం మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ నాయకులు మధు మాట్లాడుతూ... మానవత్వం ఇంకా బ్రతికే ఉందని చాటిన ఉదాత్త ఘటన, సామాజిక సానుభూతి ప్రతిరూపంగా నిలిచిన ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు,అనాధ శవానికి కూడా గౌరవం చూపించడం మానవతకు గొప్ప సేవ అని ఆయన పేర్కొన్నారు.స్థానిక ప్రజలు ఫౌండేషన్ సేవ భావానికి అభినందనలు తెలిపారని ఆయన అన్నారు.ఎం డి ఆర్ ఫౌండేషన్ మానవతే మతం అనే నినాదంతో ముందుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఆరోగ్య భవిష్యత్తు కోసం రెండు చుక్కలు

## రెండు చుక్కలతో నవ్వే బాల్యం....చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కమిషనర్





**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో కార్యాలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కమిషనర్ జ్యోతి రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ఆమె అన్నారు. జీవన రక్షణ చుక్కలు ప్రతి శిశువుకి అవసరం అని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించారు. ఆరోగ్య మయమైన బాల్యం రెండు చుక్కలతో సాధ్యం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మేప సభ్యులు సిబ్బంది హెల్త్ వర్కర్స్ ఆశా వర్కర్స్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న చుక్కలు... పెద్ద రక్షణ

## ఆరోగ్య భవిష్యత్తు కోసం రెండు చుక్కలు... పిల్లల సురక్షిత భవిష్యత్తు రెండు చుక్కలతో మొదలు...చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే





**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఎమ్మెల్యే, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగ్యస్వామ్యం ముఖ్యమని ఎమ్మెల్యే తెలిపారు. చిన్నారుల నవ్వు మన సమాజ భవిష్యత్తు ప్రత్యేక అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

నియోజకవర్గం పరిధిలోని కోహీర్, మొగుడంపల్లి, ఝరాసంగం, న్యాల్కల్ మండలాలోని గ్రామాలలో, జహీరాబాద్ మున్సిపాలిటీలో పల్స్ పోలియో చక్కల కేంద్రాలు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పల్స్ పోలియో చక్కలు వేశారు. మూడు రోజులపాటు పల్స్ పోలియో చక్కల కార్యక్రమం జరుగుతుందని ఐదు సంవత్సరాలలోపు ఉన్న చిన్న పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి చిన్నారులకు పరిపూర్ణ ఆరోగ్యంతో పాటు పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడుతుందని, తప్పకుండా ప్రతి ఒక్కరు తల్లి దండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కొరారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని దిగ్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, ఆయా గ్రామాల అంగన్ వాడీ టీచర్లు, ఆశవర్కర్లు కొరారు.



# పల్స్ పోలియో చుక్కలు వేసిన, డాక్టర్లు ,అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల కేంద్రము మరియు 22 గ్రామపంచాయతీలలో ఆదివారం నాడు పల్స్ పోలియో చుక్కలు వేసినారు .డాక్టర్లు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొని పోలియో చుక్కల వలన పిల్లలకు ఆరోగ్యపరంగా ఎంత ప్రయోజనమో తెలుపుతూ, ఇల్లు ఇల్లు తిరుగుతూ, పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ సత్యనారాయణ తెలిపినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ తో పాటు అంగన్వాడీ టీచర్లు, సునంద, సునీత, భూమమ్మ ,ఆశ వర్కర్ పద్మమ్మ, సమాజ సేవకులు ,శివాజీ రావు, బుద్ధారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అశోక్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ఖచూర్ రావు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ చెత్త తొలగింపు




**పటాన్ చెరు మేజర్ న్యూస్**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం చైర్మన్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.పద్మావతి, యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జీ.నరసింహులు, యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.మధుకర్ రావుల ఆధ్వర్యంలో నాలుగవ రోజు ఆదివారం యూనిట్ 1, యూనిట్ 3 వాలంటీర్లు పటాన్ చెరు మండలం ఐనోల్, పెద్దకంజర్ల గ్రామాలలో ఈ సేవా, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు. అదేవిధంగా గ్రామాలలో విద్యార్థినిలు ర్యాలీని నిర్వహించి ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. జాతీయ సమాచార హక్కు చట్టము 2005 దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జీ.నరసింహులు విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సమాచార హక్కు గురించి తెలుసుకొని ప్రభుత్వ సంస్థల ద్వారా జవాబుదారితనం పెంపొందించడంలో ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరచడానికి చేస్తున్నదని అన్నారు. ఈ చట్టం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సమాచారం పొందడం అనేది రాజ్యాంగం కల్పించిన మౌలిక లక్షణాలలో ఒకటని, ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి పరచడంలో ఎంతగానో తోడ్పడుతున్నదని సూచించారు. డాక్టర్ ఎం.మధుకర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరడానికి ఆర్టిఐ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు బాధ్యతతో పని చేయడానికి ఇది ఎంతగానో కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు.

# జాలు పారుతున్న నీరు ,బీడు వారుతున్న భూములు



**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల పరిసర ప్రాంతాలలో గత మూడు నెలల నుండి విపరీతమైన వర్షాలు కురియుటచేత భూములన్ని జలమయమై నీరు పారుచున్నవి .పెసర ,మినుము, ప్రతి పంటలు చేతికి రాకుండా పోయినవి. పత్తి పంట ప్రతి సంవత్సరం కనీసం ఎకరానికి 8 నుండి 10:00 కింటాళ్లుదిగుబడి వచ్చేది .ఈసంవత్సరం రెండు నుండి మూడు క్వింటాళ్లు కూడా రాదని రైతన్నలు దిగాలు చెందుచున్నారు .పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొన్నదని, కౌలు రైతుల పరిస్థితి అయోమయంలో పడింది పెసర పంటలకు ఎకరాకు పదివేలు చొప్పున నష్టపరిహారం చెల్లి ంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోయిన సంవత్సరం .ఈసారి ఇప్పటికీ పునాస పంటలు మొత్తం దెబ్బతినిన కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఎలాంటి సహాయం ప్రకటించలేదని రైతన్నలు వాపోతున్నారు. పునాస పోతే వనవాసం వచ్చినట్లే. కేంద్ర బృందం మెదక్ జిల్లాలో తనకి నిర్వహించినట్లు కనిపిస్తుంది. సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ శాతం పత్తి, పెసర, మినుము పండిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాలో కూడా పరిశీలించాలని, నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని, అప్పుల పాలైన, కష్టాలలో ఉన్న రైతులను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుచున్నారు.

# ప్రమాదంలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కార్యకర్త కిట్టు శశిధర్ రెడ్డి. చెన్ను తో కలిసి శనివారం రాత్రి నారాయణఖేడ్ కు వస్తున్న క్రమంలో నిజాంపేట్ మండలం మునిగేపల్లి క్రాస్ రోడ్ లో ప్రమాదంలో గాయపడి సంగారెడ్డి గోకుల్ వెంకటేశ్వర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆదివారం హాస్పిటల్ వెళ్లి వారి ఆరోగ్య విషయాలు డాక్టర్ల తో అడిగి తెలుసుకొని వారు తొందరలోనే కోలుకోవాలని అధైర్యం పడొద్దని అండగా ఉంటామని తెలియజేసి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కుటుంబ సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్స్ మరియు డాక్టర్లకి అన్న ప్రసాద వితరణ చేసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



ఆదివారం సదాశివపేట పట్టణంలో పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహిస్తున్న 45 పోలియో కేంద్రలలో ఆశ వర్స్ కి మరియు వైద్యులకు సదాశివపేట తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఫుడ్ డొనేట్ చేయడం జరిగింది. సేవాదాతలకు ఫుడ్ సర్వ్ చేయడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని, తమకు చదువులు నేర్పిన గురువులకు పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేసారు. ఇట్టి కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం మృతుంజయం, కె రాములు, గుండప్ప, రత్న ప్రభ, శ్రీనివాస్ రావు, నాగార్జున రెడ్డి,స్వర్ణలత, రిజ్వానా సుల్తానా,బన్సీలాల్ బాబు, మల్లేశం తదితరులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేసినారు.

# గ్రామ ప్రజల త్రాగు నీటి సమస్యను తీర్చిన చంద్రం కృష్ణ గౌడ్

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గ్రామ ప్రజలు త్రాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో నీటి సమస్య తీవ్రత కావడంతో సమస్య తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ తన సొంత నిధులతో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, గ్రామ పెద్దల సమక్షంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో బోరుబావిని వేయించగా పుష్కలంగా నీరు రావడం జరిగింది. దీంతో మోటారును కూడా ఇవ్వగాగ్రామ పెద్దల సమక్షంలో బిగించి ప్రారంభించారు. పక్కనే వున్న రెండు మంచి నీటి ట్యా%శీ%కులు నింపి గ్రామానికి నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నీటి సమస్య ను పరిష్కరించిన చంద్రం కృష్ణా గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు చిలుముల వెంకటేశ్వర రెడ్డి, చిలుముల చిన్న చిన్నం రెడ్డి, మాటూరి శాకయ్య, చంద్రం కృష్ణా గౌడ్, చంద్రం దుర్గా గౌడ్, కౌద శ్రీనివాస్ గుప్త, పుండరీకం గౌడ్, సత్య నారాయణ గౌడ్, కుర్మ లక్ష్మణ్, వెంకటేష్ గుప్త, రమేష్ గౌడ్, మక్బుల్, వీరేశ్ గౌడ్, వడ్ల కిష్టం, కరొబార్ ఎల్లం , గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకే

# బాకీ కార్డుల పంపిణీ..

**మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం...**

**స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తాం..**

**మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి..**



రామాయంపేట మేజర్ న్యూస్




అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను తుంగలో తొక్కిందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని నువ్వు వంజరి సంఘంలో ఆదివారం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని కాంగ్రెస్ చేసిన మోసపూరిత హామీలను ఎండగడుతూ బాకీ కార్డులను ప్రతి ఇంటి ఇంటికి పంచేలా చూడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను బాకీ కార్డుల ద్వారా గ్రామంలో ప్రతి ఇంటింటికి పంపిణీ చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు సైనికుల పనిచేసేలా దిశా నిర్దేశం చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి మహిళ భర్తల వద్ద డబుల్ చార్జీలు తీసుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని. రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి,స్థానిక సర్పంచ్ ఎన్నికలలో మెదక్ నియోజకవర్గంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు అలాగే నియోజకవర్గంలోని అన్ని స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు చల్మేటి నాగరాజు,సొసైటీ చైర్మన్లు అందే కొండల్ రెడ్డి,బాపురెడ్డి, మాజీ సర్పంచులు సంగుస్వామి,గోపరి నర్సింలు, రెడ్డిశెట్టి రవీందర్,అరుణ్ కుమార్,యూత్ అధ్యక్షులు మావూరంరాజు,మాజీ ఎంపిటిసిలు చింతల స్వామి,బాల్రెడ్డి, వెంకటస్వామి,సుదర్శనం, లచ్చపేట రాములు గౌడ్,బాల్ రెడ్డి, నరేందర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, హనుమంత్ రెడ్డి, దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్థానికం తో పాటు చట్టసభలలో బీసీ

# రిజర్వేషన్ అమలు చేయాలి

మద్దూర్/మేజర్ న్యూస్....

స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా పార్లమెంటు శాసనసభల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కొమరవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మేక సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రమే బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నాయని స్థానిక సంస్థలే కాకుండా చట్టసభల్లో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. చట్టాలను తయారు చేసే చట్టసభలలో మాత్రం బీసీ రిజర్వేషన్ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో బీసీలకు ప్రత్యేకంగా పార్లమెంట్ శాసనసభ స్థానాలను కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీలను మభ్య పెట్టెందుకే 42 శాతం రిజర్వేషన్ పేరిట డ్రామా ఆడుతున్నట్లు విమర్శించారు. బీసీ రిజర్వేషన్ పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థలతోపాటు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభలలో బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ నాయకులు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు.




## దోమకాటు నివారణకు పుల్లటి మజ్జిగ ద్రావణం ఎంతో మేలు..

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన రైతు రత్న గారి మహేందర్ రెడ్డి, పుల్లటి మజ్జిగ దోమకాటు నివారణ చేసుకోవచ్చని అతని వ్యవసాయ క్షేత్రంలో పుల్లటి మజ్జిగ ద్రావణం తయారు చేయు విధానం గూర్చి రైతులకు వివరించారు. దీనికి కావలసిన పదార్థాలు స్వచ్ఛమైన ఆవు పెరుగు ఆరు లీటర్లు బియ్యం కడిగిన నీళ్లు ఆరు లీటర్లు ఆవు మూత్రం ఒక లీటర్ అరకేజీ బెల్లం 50 గ్రాముల ఇంగువ వీటన్నిటిని 200 లీటర్ల డ్రమ్ములో బాగా కలపాలి కలిపిన ద్రావణం వరికి స్ప్రే చేసినట్లయితే పంటవిత్తనానికి తాళ్లు రాకుండా పొట్ట దశలో ఉన్నప్పుడు పాలు నిండా తాగే అవకాశం ఎక్కువ ఉంటుందని దోమ కాటు నివారణకు ఎంతో మేలు చేస్తుందని మంచి దిగుబడి సాధించుకోవచ్చు అన్నారు.

## రేణుఖమాతను దర్శించుకున్న బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్...



దుబ్బాక మేజర్ న్యూస్:

దుబ్బాక మండల కేంద్రంలోని పెద్దగుండవెల్లి గ్రామంలో రేణుకా మాత ఎల్లమ్మ దేవాలయానికి వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్. అమ్మవారికి పూలు గాజులు చీర సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తి కార్తీక గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ రేణుక మాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పొంది ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని కోరారు. రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ అమ్మవారి చిత్రపటం లడ్డు ప్రసాదాలు కత్తి కార్తీక గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ కొండ యాదగిరి ఎల్లమ్మ దేవాలయం వైస్ చైర్మన్ మల్లు గారి ప్రేమ్ కుమార్ పంజ సత్యనారాయణ చిన్ని సంజీవరెడ్డి రాళ్ల బండి ప్రవీణ్ కుమార్ తాళ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కళకళమ్మ చెరువులో చికెన్ సెంటర్ల వ్యర్థాలు

## వీధి కుక్కలు స్వైర విహారం...గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వైఖరి....



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**

మండల కేంద్రంలోని పలువురు చికెన్ సెంటర్ల దుకాణదారులు కలకలమ్మ చెరువులో వ్యర్థాలను పారబోస్తున్నారు.ఆ వ్యర్థాలను చెరువులో కలుషితమై,మానవా ఆరోగ్యానికి పర్యావరణానికి తీవ్రమైన ముప్పు వాటిల్లుతుంది.కలుషితమైన వ్యర్థాలతో యాంటీబయాటిక్ నిరోధక బ్యాక్టీరియా ఇతర వ్యాధులు చేపల ద్వారా ప్రవేశించి అనేక వ్యాధులకు కారణం అవుతాయి. చెరువులో పడేసిన వ్యర్థాలను వీధి కుక్కలు తిని దారిపై వెళ్లే గ్రామస్తులను కరుస్తున్నాయి.పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకునే పాపాన పోలేదు.గతంలో చెరువులో చికెన్ సెంటర్ ల వ్యర్థాలను పోస్తున్నారని తెలుసుకొని తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి చికెన్ సెంటర్ దుకాణదారులతో సమావేశం ఏర్పాటు చేసి మళ్లీ చెరువులో పోసినచో పది నుండి ఇరువై వేల వరకు ఫైన్ వేస్తామని దుకాణదారులకు తెలిపారు.చికెన్ సెంటర్ దుకాణదారులు మాఇష్టం పోస్తాము ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి. అని సందంగా తయారైంది. ఇప్పుడైనా చర్యలు తీసుకుంటారా లేదా అని గ్రామస్తులు నిలదీస్తున్నారు.

## అక్టోబర్ 24,25 తేదీల్లో జరిగే గ్రామపంచాయతీ

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

## సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ పిలుపు




**మేజర్ న్యూస్,నంగునూరు:-**

అక్టోబర్ 24,25వ తేదీలలో సిద్దిపేట పట్టణంలో జరుగు గ్రామపంచాయతీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల సమావేశం యూనియన్ అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చించబోతున్నారని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మూలంగా వారికి మల్టీపర్పస్ విధానం రద్దు చేయకపోవడం, పెరిగిన ధరల అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం, గ్రామపంచాయతీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యలపై చర్చ జరిపి రానున్న కాలంలో కనీస వేతనం 26వేల సాధనకై, మల్టీ పర్పస్ విధానం రద్దుకై, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని దానికోసం రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య, యూనియన్ నాయకులు బాలయ్య, కనకయ్య, శేఖర్, పరశురాములు, కిషన్, బాలరాజ్, దేవులపల్లి దేవవ్వ, కళావతి, కనకలక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా కాంగ్రెస్ కమిటీల ఎన్నిక

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వ నిర్వహణ చేస్తున్నట్లు ఉత్తరాఖండ్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఏఐసిసి పరిశీల పరిశీలకురాలు జ్యోతి రౌతేలా అన్నారు. ఆదివారం మెదక్లో డిసిసి అధ్యక్ష పదవి ఎన్నిక సందర్భంగా మీడియాతో మాట్లాడారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలను గుజరాత్ లో ప్రారంభించి రాజస్థాన్ మధ్యప్రదేశ్ హర్యానా మీదుగా తెలంగాణకు రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపతిమే లక్ష్యంగా అన్ని వ్యవస్థలను పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. పారదర్శక ఎన్నిక కోసం అన్ని వర్గాల స్థాయి కార్యకర్తల నుండి వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. మండలం బ్లాక్ జిల్లాస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలిపారు ఎందుకోసం అసెంబ్లీ నియోజకవర్ కేంద్రాలు సందర్శిస్తున్నామన్నారు. పార్టీలో పని చేసే నాయకులకు సముచిత ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈనెల 22న ఏఐసిసికి నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు డిసిసి ఉపాధ్యక్షులు కోఆర్డినేటర్ జగదీశ్వరరావు, పీసీసీ కోఆర్డినేటర్లు అహ్మద్ నజీర్ వరలక్ష్మి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి, పిసిసి కార్యదర్శి సుప్రభాత రావు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరిషగౌడ్, రాజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాఫీజ్ మేడం బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ లైన్ తొలగించాలని గ్రామస్తుల ఆందోళన

**మద్దూర్/మేజర్ న్యూస్...**



మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ఇండ్ల మధ్యలో నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్ వెంటనే తొలగించాలని ఆదివారం గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో మండలంలోని వంగపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కోసం రేబర్తి గ్రామంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి గ్రామ మధ్యలో నివాస గృహాల మధ్య నుండి వెళ్తుండడం వల్ల మునుముందు రానున్న రోజుల్లో ప్రమాదాలు జరగనున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రధానంగా విద్యుత్ లైన్ గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ తో పాటు సీతారామాంజనేయ స్వామి ఆలయం మీదుగా వెళుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ లైన్ కారణంగా గ్రామంలో నీడనిచ్చే చెట్లను నరికి వేస్తున్నారని తెలిపారు. దీనిపై కాంటాక్ట్ ను ప్రశ్నిస్తే నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి గ్రామ మీదిగా కాకుండా గ్రామం వెలపాల నుంచి విద్యుత్ లైన్ తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులందరం కలిసి విద్యు త్ లైన్ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# బీసీల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు

## జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

**గజ్వేల్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ నియామకాల్లో కలిసిరాని రాజకీయ పార్టీలకు పుట్టగతులు ఉండవని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ హెచ్చరించారు. గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టులను అడ్డం పెట్టుకొని 42 శాతం రిజర్వేషన్ అడ్డుకున్న వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని అడ్డుకుంటున్న రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రాజకీయ రిజర్వేషన్ తో పాటు విద్య, ఉద్యోగ నియామకాల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆరు నెలలవుతుందని గుర్తు చేశారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం పొందినప్పటికీ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాత%శీ% రిజర్వేషన్ అమలు కోసం జీవో నెంబర్ 9 తేగా, రాజకీయ పార్టీల అండతో కొన్ని దుష్టశక్తులు అడ్డుకున్నట్లు విమర్శించారు. అయితే రాష్ట్రపతి, గవర్నర్ వద్ద ఉన్న పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించకపోవడం తగదని నిలదీస్తూ వారిపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు ఎన్నికలు నిర్వహించవద్దని, ఇందుకోసం ప్రజలను చైతన్యం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేష్, న్యాయవాది శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఈ నెల 14 న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాషా ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు సంగారెడ్డి బంద్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

42 శాతం బీసీ రిజర్వేషన్లు హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 14న రాష్ట్ర బంద్ కు 22 బీసీ సంఘాలు మద్దతు సమావేశం. స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 14న మంగళవారం రాష్ట్ర బంద్ జరపాలని బీసీ సంఘాలు కుల సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి బిసి రిజర్వేషన్ ను ఆపడం బీసీల నూట కాడి ముద్ద లాక్కోవడం మైనని ధ్వజమెత్తారు. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం. భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇచ్చారు.. నోటిఫికేషన్ వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టై ఇస్తారు. కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించింది. నోటిఫికేషన్ ఇచిన తరువాత ఎలా ఇస్తారని ప్రస్నిచారు. రిజర్వేషన్ల కేసులో 30 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు ఇది చాలా అన్యాయం అన్నారు. బీసీలను అవమానపరిచారని దీనికి భారీ మూల్యం చెల్లిస్తారని పిలుపునిచ్చారు అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఉన్నత న్యాయస్థానాలు బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వరుసగా ఇస్తున్నందు న దీనికి ప్రధానంగా జడ్జీలలో బీసీ ఎస్సీ ఎస్టీలు లేకపోవడమే ప్రధాన కారణం హైకోర్టు సుప్రీంకోర్టు జడ్జీలా నియామకాల్లో ఈ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సందర్భంగా 50% సీలింగ్ ను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. సమయం సందర్భాన్ని బట్టి 50 శాతం సడలించాలని ఆదేశాలు యున్నవి. అగ్రకులాలకు రిజర్వేషన్లపై ఈ కేసు సందర్భంగా 50% సీలింగ్ ఎత్తివేసారు. బీసీ కేసు సందర్భంగా ఎత్తివేయడానికి అభ్యంతరం ఏమిటి? రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ కు అర్థం హేతుబద్ధత లేదు. ఎందుకంటే విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లకు "మెరిట్" దెబ్బ తింటుందని చేసే వాదనకు కొంతవరకు హేతు బద్దత న్యాయం యుంది. మండల్ కమిషన్ కేసులో కూడా రాజకీయ, విద్య, ఉద్యోగాలకు "మెరిట్" యుంటుందని 50 శాతం సీలింగ్ ప్రస్తావన యుంది. చదువు రాని వారు కూడా ఎన్నికలలో పోటీ చేస్తారు. అలాంటప్పుడు ఈ రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం నిబంధనకు ఎలాంటి హేతుబద్ధమైన కారణం లేదు. ఇది పూర్తి అసంబద్ధమైనదిబీసీ రిజర్వేషన్లు పార్టీపరంగా ఒప్పుకోంరిజర్వేషన్లు 20 శాతం కు తగ్గించి ఎన్నికలకు పోతే ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని హెచ్చరించారు. పార్టీ పరం ఇస్తే బీసీలకు అన్యాయం జరగదు. ఇతర పార్టీలు డబ్బులు ఉన్నవారికి ఇస్తారు. వారితో పోటీ పడలేరు. అందుకే చట్టపరంగా రాజ్యాంగబద్ధగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆశిష్ గౌడ్, మనన్ ,కసినిమణి, షెరా, ఫైసల్, పవన్, తదితరులు పాల్గొన్నారు



# జూదం ఆడుతున్న నిందితులను పట్టుకున్న పోలీసులు

## తూప్రాన్ సీఐ రంగాకృష్ణ.

**తూప్రాన్ :. మేజర్ న్యూస్**



నమ్మదగిన సమాచారం మేరకు వెల్దుర్తి మండలం పరిధిలోని దామరంచ అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు “”హెడ్స్ అండ్ టేల్స్ అనే జూద ఆట ఆడుతున్నారని తెలిసి ఇట్టి సమాచారాన్ని ఆధారంగా చేసుకొని ఎస్ఐ వెల్దుర్తి తమ సిబ్బందితో కలిసి దాడి చేశారు. జూదం ఆడుతున్న ప్రదేశంలో ముగ్గురు ప్రముఖ వ్యక్తులను పట్టుకుని వారితో ఉన్న సుమారు పది మందికి పైగా వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారని, దాడి సమయంలో సంఘటన స్థలాన్ని పరిశీలించగా, జూదంలో ఉపయోగించిన 5 మోటార్ సైకిళ్లు, 8 మొబైల్ ఫోన్లు మరియు రూ. 3,29,500 నగదు స్వాధీనం చేసుకున్నామని ఇట్టి నగదు వారు ఆటలో ఉపయోగించినదిగా గుర్తించినట్లు అక్కడి నుండి సేకరించిన ఆధారాలను ఆధారంగా చేసుకొని, జూదం నిర్వహించిన ప్రధాన వ్యక్తులు పరారీలో ఉన్నవారి వివరాలను సేకరించడానికి దర్యాప్తు కొనసాగుతోందని తూప్రాన్ సీఐ రంగకృష్ణ అలాగే పోలీసు సిబ్బంది పేర్కొన్నారు. ఎంతటి వారైనా ఇట్టి జూదం వంటి క్రీడలకు సంబంధించిన వారిని చట్టప్రకారం చర్యలు తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు అలాగే యువత మత్తును వీడాలని మీడియా ద్వారా హెచ్చరించారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదశివాపేట పట్టణంలోని బసవేశ్వర మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు చైర్ పర్సన్ అపర్ణ శివరాజు పాటిల్ చేతుల మీదుగా పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతి ఒక్కరికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గందిగా రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాశ్, కిరణ్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ప్రింటింగ్ షాపును ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యేలు

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో ఫ్లెక్సీ మరియు ప్రింటింగ్ షాపును ఎమ్మెల్యేలు ప్రభాకర్ రెడ్డి , సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాబోయే ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని అఖిలపక్ష నాయకులు అందరూ పాల్గొన్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు బుడ్డా భాగ్యరాజ్ మాట్లాడుతూ... స్థానిక ఎన్నికలలో ఒరిగిందేమీ లేదని వచ్చే ఎన్నికల్లో చూద్దామని కోర్టు తీర్పు చూద్దామని నొక్కి వక్కనించారు. అలాగే షాపు నిర్వాహకులు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా ఉంటానని రాజకీయాల అతీతంగా అలాగే స్వయంగా ఏర్పాటు చేసుకున్నటువంటి పెట్టి ప్రింటింగ్ ప్రెస్ లో ఎటువంటి అవరోధాలు జరగవని అలాగే అందరికీ అందుబాటులో ఉంటానని ఏలాంటి శుభకార్యాలు పండుగలు యువజన నాయకులు చేస్తున్న స్వచ్ఛంద సేవ కార్యక్రమాలకు సంబంధించి మా ప్రింటింగ్ ప్రెస్ లో చిత్రీకరించి అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపాలిటీ అలాగే ఉమ్మడి మండలం అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

